మరిన్ని ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తాం

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ తదితరులు

ఆల్విన్‌కాలనీ: వివేకానందగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో సీనియర్ సిటిజన్ పార్కులో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను, పిల్లల జిమ్ పరికరాలను బుధవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఓపెన్ జిమ్‌తో వాకర్స్, పిల్లలు, పెద్దలు, వృద్ధులు జిమ్ చేసుకోవటానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదే విధంగా పిల్లలకు ఆటస్థలాన్ని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మరిన్ని కాలనీల్లో ఓపెన్‌జిమ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరు విధిగా వ్యాయామం చేయటం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, వివేకానందనగర్ డివిజన్ బీఆర్‌యస్ అధ్యక్షుడు సంజీవరెడ్డి, నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్‌రావు, నాయినేని చంద్రకాంతరావు, రాంచందర్, కార్తీక్‌రావు, హిమగిరిరావు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కూకట్‌పల్లి: అల్లాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ అంకిత్‌సింగ్ తండ్రి ఠాకూర్ మహేందర్‌సింగ్ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బుధవారం ఠాకూర్ మహేందర్ సింగ్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం అంకిత్‌సింగ్‌ను పరామర్శించి కుటుంబసభ్యులకు పరామర్శించి ధైర్యం చెప్పారు.

అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం

కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్



మేడ్చల్ అర్బన్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మహిళా మోర్చా నాయకులు

మూసాపేట: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శక్తి వందనం – మహిళ స్వయం సహాయ బృందం, ఎన్జీవో సంపర్క్ అభియాన్ అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ సమావేశం బుధవారం బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం బీజేపీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశంలోని మహిళలకు అన్ని రంగాల్లో సముచిత స్థానాన్ని బీజేపీ ప్రభుత్వం ఇచ్చిందని మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ తెలిపారు. ఉచితంగా రేషన్, వంట గ్యాస్, కనెక్షన్లు, సౌచాలయాలు, గర్భిణులకు పౌష్టికాహార కిట్లు, చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, విద్యా, ఉపాధి, స్టార్టప్ వంటి అనేక పథకాలు మహిళలకు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బీజేపీ మహిళా మోర్చా కన్వీనర్ కల్పన, డివిజన్ అధ్యక్షులు సంతోష్, రమేష్, మనోహర్, వినోద్, వరలక్ష్మి, గోవింద్, వేణుగోపాల్, సత్యమూర్తి, జగదీష్, మహిళా మోర్చా కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా పోచమ్మ ఆలయం వార్షికోత్సవం



పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


కూకట్‌పల్లి: కూకట్‌పల్లి గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల్లో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మేకల సుదర్శన్, మేకల రమేష్, గూడెపు నాగరాజు, మాధవరం రాంచందర్‌రావు, నర్సింగరావు, సునీల్ యాదవ్, గోవింద్, నాగార్జున, జ్యోతి, రాజేందర్, అనిల్, భాను, మేఘనాథ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మహిళా దినోత్సవం

రాయదుర్గం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గం నాగార్జున ఉన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ భరత్‌కుమార్ తెలిపారు. పాఠశాల ఆవరణలో సా.4 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో ప్రభుత్వ, జీహెచ్ఎంసీలో పనిచేసే మహిళలను సత్కరించి అవార్డులను పంపిణీ చేస్తామన్నారు. ముఖ్యఅతిథులుగా వికారాబాద్ జిల్లాపరిషత్ చైర్ పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డి, హఫీజ్‌పేట్ కార్పొరేటర్ వి పూజితాగౌడ్, రంగారెడ్డిజిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ పాల్గొంటారని తెలిపారు.

చేతి వృత్తిదారులకు వరం

- పీఎం విశ్వకర్మ పథకంతో పెరగ నున్న ఉపాధి అవకాశాలు
- మార్గదర్శకాలు జారీ చేసిన కేంద్రం
- పథకం అమలుకు జిల్లా పరిశ్రమల శాఖ కసరత్తు



సాక్షి, మేడ్చల్ జిల్లా: ఒకప్పుడు చేతి వృత్తిదారులకు గ్రామాల్లోనే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉండేవి. మారుతున్న కాలానికి అనుగుణంగా హస్త కళాకారులు నూతన ఒరవడి అందిపుచ్చుకోవడంలో కొంత వెనుకపడుతున్నారు. ఈ నేపథ్యంలో వారికి నైపుణ్య శిక్షణ అందించడంతో పాటు పలు రకాల యంత్ర పరికరాలు (టూల్ కిట్లు) పంపిణీ చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా 2023 సెప్టెంబరు 17న ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన హస్త కళాకారుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించి వారికి శిక్షణ అందించనున్నారు.

మూడు విభాగాలుగా...

ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో భాగంగా ఎంపికైన వారికి వారం పాటు నిపుణులతో పలు హస్త కళారూపాల తయారీపై శిక్షణను మూడు విభాగాలుగా అందిస్తారు. మొదటిది చేతి వృత్తి కళాకారుల నైపుణ్యాలను అంచనా వేయడం, రెండోది ప్రాథమిక శిక్షణ ద్వారా నైపుణ్యాలు మెరుగుపడేలా చూస్తారు. మూడోది అధునాతన శిక్షణ ద్వారా మరింత నైపుణ్యం పెంచుకునేందుకు 15 రోజుల వరకు అధునాతన శిక్షణ అందిస్తారు. కార్యక్రమానికి హాజరైన చేతి వృత్తి కళాకారులకు రోజుకు రూ.500 చొప్పున అందించనున్నారు. ప్రాథమిక శిక్షణ పూర్తయ్యాక లబ్ధిదారులకు అవసరమైన యంత్ర పరికరాలు(టూల్ కిట్లు)ల కొనుగోలుకు రూ.15 వేలు చెల్లించనున్నారు. అనంతరం బ్యాంకుల ద్వారా 5 శాతం వడ్డీతో రూ.లక్ష రుణం మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటారు. మొదటి విడత రుణాన్ని లబ్ధిదారులు 18 నెలల కాలంలో చెల్లిస్తే.. రెండో విడతలో రూ.2 లక్షల వరకు రుణం పొందవచ్చు. ఈ రుణం 30 నెలల కాలంలో చెల్లించాల్సి ఉంటుంది.

ఎవరికి వర్తిస్తుందంటే..

స్వయం ఉపాధి ప్రాతిపదికన సంప్రదాయ చేతి వృత్తిదారులు, హస్త కళాకారులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందడానికి అర్హులు.. వడ్రంగి, పడవలు, ఆయుధాలు తయారు చేసేవారు, కమ్మరి, సుత్తులు, టూల్ కిట్లు తయారు చేసేవారు. శిల్పులు, స్వర్ణకారులు, కుమ్మరి, చెప్పులు కుట్టేవారు, తాపీ మేస్త్రీలు, బుట్ట, చాపలు, చీపుర్లు అల్లేవారు. బొమ్మల తయారీ, నాయీ బ్రాహ్మణులు, పూలదండలు తయారు చేసేవారు, చాకలి, దర్జీలు, చేపల వలలు తయారు చేసేవారు. తాళంచెవి తయారీదారులకు పథకాన్ని వర్తింపజేయనున్నారు.

అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాం..



ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా 18 ఏళ్లు నిండిన హస్త కళాకారులకు అవసరమైన శిక్షణ అందించి రుణ సదుపాయం కల్పించడమే ఈ పథకం ఉద్దేశం. పలు శాఖల సమన్వయంతో ఇటీవల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాం. పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.

– పి.రవీందర్, జాయింట్ డైరెక్టర్, జిల్లా పరిశ్రమల శాఖ

దరఖాస్తు విధానం..

అర్హులైన వారు వివరాలను వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. లబ్ధిదారుల వయసు 18 ఏళ్లు నిండి ఉండాలి. ఐదేళ్ల కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి రుణాలు పొందకూడదు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు అనర్హులు. లబ్ధిదారులు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్(సీఎస్‌సీ) కేంద్రాల ద్వారా ఎలాంటి రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆధార్, ఫోన్ నంబర్, బ్యాంకు వివరాలు, రేషన్ కార్డును సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న తర్వాత అర్హుల ఎంపిక బాధ్యతను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చూడనున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులను సంబంధిత కార్యదర్శులకు పంపిస్తారు. వాటి ఆధారంగా క్షేత్రస్థాయిలో లబ్ధిదారులు చేతి వృత్తులను చేస్తున్నారా..? లేదా అనే వివరాలను పరిశీలించి ఎంపిక చేస్తారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి



అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, కార్పొరేటర్లు

కూకట్‌పల్లి: భూముల క్రమబద్ధకరణ పథకంలో చార్జీలు వసూలు చేయడాన్ని నిరసిస్తూ కూకట్‌పల్లి బీఆర్ఎస్ నాయకులు ధర్నాకు దిగారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశానుసారం బుధవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా ప్రజలను మోసం చేస్తూ ఎల్ఆర్ఎస్‌కు డబ్బులు వసూలు చేస్తోందని విమర్శించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు ఎప్పుడు అండగా ఉండే గొప్ప నాయకుడని అందుకే రోడ్లపైకి వచ్చి ప్రజల పక్షాన నిరసన తెలుపుతున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్లు పగుడాల శిరీష బాబూరావు, సబిహా బేగం, ఆవుల రవీందర్‌రెడ్డి, జూపల్లి సత్యనారాయణరావు, మందడి శ్రీనివాసరావు, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్‌కుమార్, బాబూరావు, నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మేడ్చల్ మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసుద్దీన్, రాములు, సుధాకర్‌రెడ్డి, మక్కాల నర్సింగరావు, ఇజాజ్, సాయిబాబా చౌదరి పాల్గొన్నారు.

8 నుంచి నెక్సస్ మాల్‌లో మహిళా దినోత్సవాలు

బంజారాహిల్స్: నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో ఈనెల 8, 9, 10 తేదీల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక సందర్భాల్లో నెక్సస్‌మాల్‌లో ప్రత్యేక ఈవెంట్లు, ఆన్-గ్రౌండ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాల్‌కు వచ్చే మహిళలందరికీ పూలతో స్వాగతం పలుకనున్నట్లు చెప్పారు. మహిళల కోసం ప్రత్యేకమైన, ఉత్తేజకరమైన డీల్స్‌ను అందిస్తున్నామన్నారు. మార్చి 8న ఉదయం 11 గంటల నుంచి సిమ్సుమ్ ఆర్ట్స్ సహకారంతో మహిళా కళాకారులతో లైవ్ ఆర్ట్ షో ఉంటుందని వివరించారు. ఈ ఆర్ట్ షోలో యాక్రిలిక్ పెయింటింగ్, డాట్ మండలా, గౌచే పెయింటింగ్, సాఫ్ట్ పాస్టల్స్, ఆయిల్ పాస్టల్స్, కలర్ పెన్సిల్స్, కాన్వాస్ ఆర్ట్స్ బొగ్గుతో సహా వివిధ రకాల కళల్లో తమ ప్రతిభను ప్రదర్శించవచ్చన్నారు. మార్చి 9న ఫ్లాష్ యోగా ఉంటుందన్నారు. అదేవిధంగా మాల్‌లో వివిధ వర్క్‌షాప్‌లు, లైవ్ ఆర్ట్ వేలం పాటలు, జానపద నృత్య ప్రదర్శనలు, జుంబా డ్యాన్స్ సెషన్స్ ఉన్నట్లు వివరించారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతాం

అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్‌గా సామల వెంకటరెడ్డి



మోతీనగర్: అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బుధవారం సామల వెంకటరెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శాంతి భద్రతకు భంగం కలిగించే వ్యక్తులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. బస్తీ, కాలనీల్లో అనుమానస్పదంగా ఎవరైన కనిపిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడతానన్నారు.

క్రీడలతో శారీరక దృఢత్వం



క్రీడా మైదానాన్ని ప్రారంభించిన డైరెక్టర్ సురభి రవీందర్‌రావు తదితరులు

ఆల్విన్‌కాలనీ: విద్యార్థులు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందితేనే ఉత్తమ విద్యార్థులుగా తయారవుతారని, ఇందుకోసం అందమైన క్రీడా మైదానాన్ని సిద్ధం చేశామని యస్‌యస్‌డి గ్రామర్ హైస్కూల్ డైరెక్టర్ సురభి రవీందర్‌రావు పేర్కొన్నారు. ఫుట్‌బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో కోర్టులను రూపొందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో దుర్గావాణి, డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపాల్ సురభి తేజస్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



ఆల్విన్‌కాలనీ: మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఎ నగర్ కాలనీకి చెందిన పద్మ అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా బుధవారం 1,50,000 వేల రూపాయల ఎల్‌ఓసీ పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌యస్ నాయకులు ఉట్ల చంద్రారెడ్డి, కాశీనాథ్ యాదవ్, జోగిపేట బాల్‌రాజు, శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూకు ఖోఖోలో ద్వితీయ స్థానం



బాలానగర్: హైదరాబాద్ నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన ఇంటర్ జోన్ పోటీల్లో జేఎన్‌టీయూ క్రీడాకారులు ఖోఖోలో రెండో స్థానంలో నిలిచారు. గత నెల 29 నుంచి మార్చి 2 వరకు పోటీలు జరిగాయి. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డా. జీవీ నర్సింహారెడ్డికి సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ డా. ఎస్ఎస్ దిలీప్ గెలుపొందిన క్రీడాకారులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ క్రీడాకారులను అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో మంచి ప్రావీణ్యం సంపాదించాలన్నారు. చదువు విద్యార్థికి ఎంత ముఖ్యమో క్రీడలు అంతే అవసరమని తెలిపారు.

బీఆర్ఎస్ నేతల అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు చేస్తాం

– కూకట్‌పల్లి కాంగ్రెస్ నేత శేరి సతీష్‌రెడ్డి



కూకట్‌పల్లి: ధర్నా చౌక్ ఎత్తేసినవారే ఎల్ఆర్ఎస్ పేరుతో ధర్నాలు చేయటం విడ్డూరంగా ఉందని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి విమర్శించారు. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు కూకట్‌పల్లి జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించేవారు, నిర్మాణాల వద్ద డబ్బులు వసూలు చేసే వారే ధర్నాలు చేయటం దురదృష్టకరమన్నారు. ధర్నా చౌక్ ఎత్తివేసి ధర్నాలనే నిషేధించిన బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడంతో ధర్నా చేస్తుంటే ప్రజలు పెదవి విరుస్తున్నారని విమర్శించారు.

- తెలంగాణ రాష్ట్రం వస్తే ధర్నాలు ఉండవన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ వచ్చి బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ధర్నా చౌక్ తొలగించి ధర్నాలను నిషేధించిందన్నారు. నిరసన తెలిపే వారిపై అక్రమ కేసుల పెట్టి నిర్బంధాలను కొనసాగించిందన్నారు. ఒక్కసారిగా పరాజయం పాలు కావటంతో బీఆర్ఎస్ పార్టీ ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని కొత్త పాట అందుకొని ధర్నాలకు పిలుపు ఇచ్చిందన్నారు. ఈ ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. నిరసనలు ఎవరిని కించపరిచే విధంగా ఉండొద్దని అన్నారు.


విజేత
Fresh Healthy Living
SINCE 7th MARCH 1999
CELEBRATING 25 YEARS OF VIJETHA
విజయవంతమైన 25వ వార్షికోత్సవం
• 1999 లో స్థాపించబడిన విజేత సూపర్ మార్కెట్స్ నాణ్యతకు, విలువకు, సౌలభ్యానికి చిహ్నంగా ఉంటూ ఎన్నో గృహాలలో అంతర్భావంగా మారింది.
• మా అభివృద్ధికి కారణమైన మా కస్టమర్‌లకు వారు చూపించిన అపార నమ్మకానికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు
• రాబోయే విజయ ప్రయాణం లో మీరంతా భాగస్వామ్యులుగా ఉంటారని కోరుకుంటూ...
- మురకొండ జగన్మోహన్ రావు
మేనేజింగ్ డైరెక్టర్ -
విజేత సూపర్ మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
జూబిలీ జాక్ పాట్
CELEBRATING 25 YEARS OF VIJETHA
లక్కీ డ్రా
23rd Feb - 31st Mar 2024
లక్కీ విజేతలు
మొదటి బహుమానం
1 లక్కీ విజేత
1 Tata Nexon
రెండవ బహుమానం
5 లక్కీ విజేతలు
Royal Enfield Classic 350
మూడవ బహుమానం
25 లక్కీ విజేతలు
25 Chetak Urbane EV Scooters
బోనస్ బహుమానం
111 లక్కీ విజేతలు
Panasonic Electric 1KG Rice Cookers
COCONUT BIG
PER PC Vijetha Price ₹26
KIRAN MELON
PER KG Vijetha Price ₹18
BANANA FRUIT
PER KG Vijetha Price ₹35
KHARBUJ (MUSK MELON)
PER KG Vijetha Price ₹39
SWEET POTATO
PER KG Vijetha Price ₹29
ORIGINAL KIMIA DATES / ELEPHANT DATES 400G BOX
MRP ₹ 310/320 Vijetha Offer BUY 1 GET 1 FREE
GRAPES GREEN SEEDLESS PUNET
PER PUNET Vijetha Price ₹35
ORANGE NAGPUR
PER KG Vijetha Price ₹49
GRAPES BLACK SEEDLESS PUNET
PER PUNET Vijetha Price ₹54
ORANGE IMPORTED 4PC PACK
PER PACK Vijetha Price ₹99
APPLE RED DELICIOUS 4PC PACK
PER PACK Vijetha Price ₹139
APPLE ROYAL GALA 4PC PACK
PER PACK Vijetha Price ₹149
OFFERS VALID FROM 7th TO 10th MARCH 2024 ONLY.
*T&C Apply.
SINCE 1999
విజేత సూపర్‌మార్కెట్స్ ప్రైవేట్ లిమిటెడ్
హైదరాబాద్ • విశాఖపట్నం • గుంటూరు • విజయవాడ • కాకినాడ • రాజమహేంద్రవరం
అడ్రస్: HO. 5-4/6, బాలాజి టవర్స్, చందానగర్, హైదరాబాద్ - 500 050